గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

వాతావరణ సూచన : 01-10-2021

చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2021-10-01 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)

| వాతావరణ కారకం | 2021-10-02 | 2021-10-03 | 2021-10-04 | 2021-10-05 | 2021-10-06 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 12.0 | 11.0 | 8.0 | 9.0 | 20.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 32.9 | 33.8 | 34.3 | 35.3 | 34.7 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 24.3 | 24.3 | 24.5 | 24.8 | 24.5 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 89 | 91 | 92 | 90 | 88 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 57 | 52 | 53 | 44 | 45 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 6.0 | 6.0 | 7.0 | 7.0 | 6.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 120 | 120 | 120 | 110 | 110 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 3 | 5 | 4 | 5 | 6 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు నుంచి ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉన్నది. గరిష్ఠ ఉష్ణోగ్రత 33-35 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 24-25 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

వేరుశనగలో కాండం కుళ్ళు ఆశించవచ్చు. నివారణగా కార్బండిజెం 1 గ్రా. (లేక) హెక్సాకొనజోల్ 2 మి.లీ. / లీ. నీటికి. చొ.న కలిపి కాండం తడిచేల పిచికారి చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

వర్ష సూచన ఉన్నందున కోతలు చేపట్టే రైతులు కళ్లాలపై వున్న ధాన్యాన్ని ప్లాస్టిక్ షీట్లతో కప్పి భద్రపరచుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుత వాతావరణం వరిలో కాండం తొలుచు పురుగు మరియు ఆకుముడత పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. (లేక) కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుతం వేరుశనగ కోతలు చేపట్టే రైతులు పంట పక్వ దశ గమనించి 70-80 శాతం మొక్కల ఆకులు, కొమ్మలు పసుపు వర్ణంగా మారి కాయ డొల్ల లోపలి బాగం నలుపుగా మారినపుడు కోయాలి. • విత్తనం కొరకు వాడు కాయలను మధ్యాహ్నం వరకు నీడలో ఆరబెట్టి కాయలో తేమ శాతం 9% వరకు ఉండేలా చూడాలి. కాయలను నిల్వ చేసేందుకు గాను మలాథయాన్ 5-10 మి.లీ./లీ. నీటికి చొ.న. కలిపిన ద్రావణంలో గోనె సంచులను అరగంట ముంచి భాగుగా ఎండబెట్టి ఆ తరువాత ఈ గోనె సంచులలో నిల్వ చేసుకోవలెను. • ప్రస్తుత వాతావరణం వేరుశనగలో ఆకుమచ్చ ఆశించడానికి అనుకూలం. నివారణగా ప్రోపికోనజోల్ 10 మి.లీ./10 లీ. నీటికి చొ.న. పిచికారి చెయ్యాలి. |
| చెరుకుగడ | ప్రస్తుత వాతావరణం చెరకులో కాండం తొలుచు పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మావిడి | మామిడిలో ఆంత్రాక్నోస్ ఆకు మచ్చ తెగులు, బ్లాక్ బ్యాండ్ తెగులు మరియు బంక తెగులు అధికంగా ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా కొమ్మ కత్తిరింపులు చేపట్టి ఏదేని కాపర్ శిలీంధ్ర నాశిని మందును 1% బోర్డో మిశ్రమంతో కలిపి వేసుకోవాలి. |
| టమోటా | • ప్రస్తుత వాతావరణం టమోటలో సూది పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా స్పైనోసాడ్ ౦.3 మీ. లి.(లేక) లార్విన్ 1 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |
| వంకాయలు | వంగలో కొమ్మ మరియు కాయ తొలుచు పురుగు నివారణకు పురుగు సోకిన కొమ్మలను తుంచి దూరంగా పారవేయవలెను. ఫిరమోన్ ట్రాప్స్ ఎకరాకు 8 చొప్పున అమర్చుకోవాలి. పురుగు ఉధృతిని బట్టి నివారణగా స్పైనోసాడ్ 0.3 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |